

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్

సెల్ నెం. 9949010118

డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ



UNICAM SYSTEMS · CP PLUS enhancing vision · Panasonic · HIKVISION


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 171 | ది. 10-9-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 171 | Date : 10-9-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## ఉపరాష్ట్రపతి గా సీపీ రాధాకృష్ణన్ విజయం

- సీపీ రాధాకృష్ణన్‌కు పోలైన 452 ఓట్లు
- జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పోలైన 300 ఓట్లు
- 15 ఓట్లు చెల్లనివిగా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి




**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ విజయం సాధించారు. మొత్తం 781 మంది సభ్యులకు గాను 767 మంది పార్లమెంటు సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 98.2గా నమోదైంది. సీపీ రాధాకృష్ణన్‌కు 452 మొదటి ప్రాధాన్యత ఓట్లు రాగా, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు లభించాయి. 15 ఓట్లు చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి పీసీ మోదీ వెల్లడించారు. పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్-101 వసుధలో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బీఆర్ఎస్, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు దూరంగా ఉన్నారు. మొత్తం మీద 152 ఓట్ల మెజారిటీతో సీపీ రాధాకృష్ణన్ విజయం అందుకున్నారు.

## తెలంగాణలో విద్యాభివృద్ధికి అండగా నిలవండి

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి
- యంగ్ ఇండియా స్కూళ్లు, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి రూ.30 వేల కోట్ల వ్యయం..






**ఢిల్లీ,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** తెలంగాణ విద్యా రంగంలో సమూలమార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నార్త్ బ్లాక్‌లోని ఆమె కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు సీఎం తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని... మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని... 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని... వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## రూ.3,57,894 కోట్లకు చేరిన జీవీఏ విలువ

- 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



**అమరావతి,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం :** సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి:** జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**వ్యవసాయం, అనుబంధ రంగాలు :** తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

**పరిశ్రమల రంగం :** మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

**సేవా రంగం :** హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన హోం మంత్రి అనిత







**అనంతపురం,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రేపు అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత సభ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 5వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత పాలకులు బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని, తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతో పాటు వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడ ట్రాఫిక్ జాం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు.

## ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- ఫ్రాంక్ ఫర్ట్ లో భారత కాన్సులేట్ ను సందర్శించిన మంత్రి కొండపల్లి
- జర్మన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సమీక్షించిన మంత్రి



**అమరావతి,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** ప్రవాసాంధ్రులు శక్తివంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విద్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్ ఫర్ట్ లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి, భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అయ్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమ సమాచారాలను, అక్కడ తెలుగు ఎన్నారైలకు ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. యన్ ఆర్ ఐల అభివృద్ధిదికి ఏ పీ యన్ ఆర్ టి విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో జర్మన్ పెట్టుబడుల అవకాశాలపై మంత్రి శ్రీనివాస్ కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతోపాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సిఇవోలు గా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో పాల్గొని విలువైన సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని భరోసా మంత్రి బరోసానిచ్చారు. ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు ప్రభంజన్, ఉపాధ్యక్షులు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సి ఇ వో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు

-రాష్ట్ర ఎన్నికల కమిషనర్




**అమరావతి,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు.

### దస్తావేజు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, దేవీనగర్, 1వ లైను, శ్రీహరివాసం, డోరు నెం.42-2/1-127/1 కాపురస్తురాలు కారుమూరి కృష్ణమూర్తి గారి భార్య కారుమూరి కిరణ్మయి అను నేను ది.21-03-2011వ తేదీన విజయవాడ జిల్లారిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు నెం.1633/2011 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు, మరికొన్ని కాగితములు కలిగిన కవర్‌ను బైక్‌కు తగిలించుకొని పాయకాపురం, ప్రకాష్‌నగర్ వైపు వెళుతుండగా ది.02-09-2025వ తేదీన మార్గమధ్యంలో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజు కనపడిన యెడల నాకు తెలియ పరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగవరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

సెల్ నెం.9441522317, 8639015919

## పెట్టుబడులతో తెలంగాణాకు రండి..

-తిరుపూరు పరిశ్రామిక వేత్తలతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ ,సెప్టెంబరు 9 (వార్తాప్రభ) :** తెలంగాణాలో దుస్తుల (అప్పెరల్) పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమిళనాడులోని తిరుపూరు దుస్తుల తయారీపరిశ్రమల యాజమాన్యాలను ఆహ్వానించారు. ఇక్కడి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వస్త్ర పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రపంచస్థాయి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మంగళవారం నాడు ఆయన తమిళనాడులోని కోయంబత్తూరు, తిరుపూరులను సందర్శించిన సందర్భంగా అక్కడి పారిశ్రామిక వర్గాలు, ఎగుమతిదారులతో మాట్లాడారు. అతిపెద్ద అప్పెరల్ తయారీ కేంద్రంగా తిరుపూరుగ్లోబల్ లీడర్ గా ఎదిగిందనిఆయన అన్నారు. 10 వేల దుస్తుల పరిశ్రమలతో'నిట్ వేర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా తిరుపూరులక్షల మందికి ఉపాధి కల్పిస్తోందనిప్రశంసించారు. దేశంలోని 90 శాతం దుస్తులు, క్యాజువల్ వేర్, స్పోర్ట్స్ వేర్, సాక్సులు, టోపీల లాంటివి కాటన్ ఉత్పత్తులు తిరుపూరు నుంచే ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. 1990 నుంచి తిరుపూరు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దుస్తులను ఎగుమతి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాణ్యతతో కూడినరెడీమేడ్స్ తయారీకి అవసరమయ్యే లాంగ్ స్టేపుల్ (పొడవు పోగుల) కాటన్ తెలంగాణాలో సమృద్ధిగా అందుబాటులో ఉందని శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణా వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వారిని కోరారు. త్వరలో దీనికి సంబంధించిన సమాచారం అందజేస్తామని తెలిపారు. అందరితో చర్చించిన తర్వాత తెలంగాణా నూతన టెక్స్ టైల్స్ పాలసీని రూపొందిస్తామని వెల్లడించారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల నేపథ్యంలో ఎగుమతులు దెబ్బతిన్నాయని, ఈ సమయంలోవస్త్ర పరిశ్రమ చేపట్టాల్సిన కార్యాచరణపైన కూడా చర్చించవచ్చని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన హీరో ఫ్యాషన్ గ్రూప్ (రామ్ రాజ్ కాటన్స్) ఛైర్మన్ కెఆర్ నాగరాజన్, ఎండీ సుందరమూర్తిలను ప్రత్యేకంగా కలిసారు. సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ (సిమా) సెక్రటరీ జనరల్ కె. సెల్వరాజ్, సంస్థ సభ్యులను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. సులభతరపారిశ్రామిక విధానాల అమలుతోతమ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. తిరుపూరు ఎగుమతిదారుల సంఘం గౌరవ ఛైర్మన్ డా.ఎ. శక్తివేల్, అధ్యక్షుడు కెఎం.సుబ్రమణియన్, కార్యవర్గ సభ్యులు తితుకుమరన్, కుమార్ దొరైస్వామి, సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ కు చెందిన కె. సెల్వరాజ్, గోపీ కుమార్ (చంద్ర గ్రూప్), ప్రతినిధి ఎం. ప్రభుదామోదరన్(ఇండియన్ టెక్స్ ప్రెన్యూర్స్ ఫెడరేషన్ - కోయంబత్తూరు) లతో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. పెట్టుబడులతో వస్తే వారికి కావాల్సిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తిరుపూరులోని నేతాజీ అప్పెరల్ పార్కును సందర్శించి ఇండస్ట్రీ ప్రతినిధులతో మాట్లాడారు. పర్యటనలో టిజిఐఐసి ఎండీ శశాంక, తెలంగాణా టెక్స్ టైల్స్, అప్పెరల్ (కే ఎం టి పి)విభాగం డైరెక్టర్ ధరణి కుమార్ కోగంటి తదితరులు పాల్గొన్నారు.

## రూ.4లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టౌన్ ప్లానింగ్ అధికారిణి

**హైదరాబాద్:**సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక ఏసీబీకి చిక్కారు. మంచిరేవులలో ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియర్ చేసేందుకు రూ.10లక్షలు ఇవ్వాలని వినోద్ అనే వ్యక్తిని ఆమె డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఇవాళ రూ.4లక్షలు తీసుకుంటుండగా మణిహారికను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గతంలో జారీ చేసిన అనుమతులకు సంబంధించిన ఫైళ్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభాలు

**జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జి.శ్యాంప్రసాద్**



**జగిత్యాల, సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):**ఆయిల్ పామ్ సాగుతో మంచి లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జి.శ్యాంప్రసాద్ తెలిపారు.మంగళవారం రోజున జిల్లా లోని కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతుల పై ,తోటల యాజమాన్యం మరియు ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాల గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జి. శ్యాంప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయబడుతుందని, త్వరలోనే యశ్వంతరవుపేట గ్రామంలో లోహియా కంపెనీ వారు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతున్నారని తెలుపుతూ, ఒకవేళ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావడానికి ఆలస్యం జరిగినా పంట దిగుబడి కొని రైతులకు వారం రోజుల్లో డబ్బులు ఖాతాలకు జమ చేసే పూర్తి భాధ్యత లోహియా కంపెనీ భరిస్తుందని తెలిపారు. ఈ మేరకు వారికి ప్రభుత్వంతో ఒప్పందం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా గ్రామంలోని గల ఆయిల్ పాం తోటలను రైతులతో కలిసి సందర్శించారుఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి, రాజేష్ (ఏ ఈ ఓ), అనిల్ కుమార్ ( హెచ్ ఈ ఓ),లోహియా కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ పాల్గొన్నారు.

## గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ఇంకా నడుస్తుంది




**కామారెడ్డి,సెప్టెంబర్ 09.** (వార్తా ప్రభ ప్రతినిధి): వివిధ క్లస్టర్లకు కేటాయించిన గ్రామ పాలన అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ క్లస్టర్లకు కేటాయించిన నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో నమ్మకంతో మిమ్ములను ఇతర శాఖల మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకొని విధులను అప్పగించడం జరిగిందని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మీకు కేటాయించిన క్లస్టర్లలో రెవెన్యూ వీధుల సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ భూముల సంరక్షణ, భూభారతి చట్టం అమలు, ఇతర రెవెన్యూ శాఖ సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో వీణ, కలెక్టరేట్ ఏవో సయ్యద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం



**అదిలాబాద్ సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):**మంగళవారం రోజు పట్టణంలోని రిమ్స్ మెడికల్ కళాశాల యందు గత కొన్ని సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్న డా.రాథోడ్ జైసింగ్ కి,ఇటీవల రిమ్స్ ఆదిలాబాద్ జనరల్ మెడిసిన్ డిపార్ట్మెంట్ యందు ప్రొఫెసర్ గా భాధ్యతలు తీసుకున్న డా.తనజీ జాదే ని సన్మానించడము జరిగినది.ఈ కార్యక్రమానికి చందాగణేష్ గురుస్వామి,రొడ్డ గోపి, మంద అశ్విన్ కుమార్– డైరెక్టర్ సిసి,రొడ్డ రాకేష్ ,నల్ల సన్నీ,ఎర్రం శంకర్,సృజన్, చందా యువత ఆధ్వర్యంలో సన్మానించారు.తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు, సిబ్బంది ర్యాలీ

**హుస్నాబాద్ సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):**: మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. తడి పొడి చెత్త నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్ల వాడకం నిరోధించడం లాంటి వాటి పై వంద రోజుల్లో ప్రజలకు అవగాహన కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. కొత్త ఇంటి నెంబర్లు, నల్ల కనెక్షన్లు, మిషన్ భగీరథ నీటిని పరీక్షించి శుద్ధ నీటిని అందించడం లాంటి కార్యక్రమాలు చేశామన్నారు.

# ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు!!

● ప్రజా హృదయాలు హత్తుకునే యాస కాళోజీ సొంతం ● నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలపై గళమెత్తిన వీరులు ● ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా




**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు మంగళవారం డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలు వక్తలు మాట్లాడుతూ......సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్లు సమత, సతీష్, సుబ్బారావు, సాంబశివరావు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన సమాజం...ఉజ్వల భవిష్యత్తు లక్ష్యం

**అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా**



**హైదరాబాద్ :సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శక్తివంతమైన సమాజం, ఉజ్వల భవిష్యత్తు అగర్వాల్ సమాజ్ లక్ష్యం అని తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా అన్నారు. ఈ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి, 'శక్తివంతమైన సమాజం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మంగళవారం జరిగిన అగర్వాల్ సమాజ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీని కింద సమాజంలోని యువకులు, పెద్దలందరినీ సమాజ్ సభ్యత్వంతో అనుసంధానిస్తున్నామన్నారు. ఈ భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బద్రీ విశాల్ జీ బన్సల్‌ను ఛైర్మన్‌గా శివ శంకర్ జీ అగర్వాల్‌ను ఛైర్మన్‌గా నియమించారు. అగర్వాల్ సోదర సోదరీమణులందరినీ వారి కుటుంబంలోని యువకులు, పెద్దలందరినీ అగర్వాల్ సమాజ్ సభ్యత్వంతో అనుసంధానించాలని అనిరుధ్ గుప్తా అభ్యర్థించారు. సమాజ ప్రగతి అందరి భాగస్వామ్యంలో ఉందని, సీనియర్ సభ్యుల విధేయత, సహకారం సంస్థకు బలాన్ని, గుర్తింపును ఇచ్చాయని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా వెల్లడించారు. నేడు అదే సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కొత్త సభ్యులను చేర్చుకునే దిశగా పనిచేస్తోందన్నారు. మీలాంటి సీనియర్ సభ్యుల మార్గదర్శకత్వం, ప్రోత్సాహం కొత్త సహచరులకు స్ఫూర్తిదాయకం అని అనిరుధ్ గుప్తా అన్నారు. మీ ప్రోత్సాహకరమైన ఒక మాటతో, చాలా మంది కొత్త వ్యక్తులు సమాజంలో చేరవచ్చని సీనియర్ సభ్యులతో పేర్కొన్నారు. దేశంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎల్లప్పుడూ తన సేవలనుమనస్ఫూర్తిగా అందించిందని వివరించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలన్నింటినీ సజావుగా కొనసాగించడానికి అగర్వాల్ సమాజ్ కట్టుబడి ఉందన్నారు. మన సమాజం యొక్క నిజమైన బలం దాని మాతృశక్తిలో ఉందన్నారు. మహిళలు, సోదరీమణులంతా ముందుకు వచ్చి, సభ్యత్వం స్వీకరించి, సమాజ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. మహిళల భాగస్వామ్యం లేకుండా సభ్యత్వం పూర్తి కాదని, మీ చైతన్యం, సహకారం, నాయకత్వంతోనే రాబోయే తరాలకు సురక్షితమైన, సంస్కారవంతమైన, సాధికారిక వాతావరణాన్ని అందించగలుగుతామని చెప్పారు. సమాజ ప్రగతిలో మీ పాత్ర అత్యంత ముఖ్యమైనదని, అందరూ ముందుకు వచ్చి, ఏకమై, సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఈ చారిత్రాత్మక చొరవలో భాగం కావాలని కోరారు. ఐక్యతతో శక్తి పెరుగుతుందని, శక్తితో భవిష్యత్తు నిర్మించబడుతుందన్నారు. ప్రతి వ్యక్తి తన పాత్రను పోషించి, ఒక వ్యవస్థీకృత, ప్రగతిశీల సమాజ నిర్మాణానికి దోహదపడాల్సిన సమయం ఇదని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు పొందిన చిదిరాల




**తొర్రూర్ సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ)** కె.వి.ఆర్ కన్వెన్షన్ కొంపల్లి. హైదరాబాద్ లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ 2024 – 25 లో లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ కు 2024 25 లో లైన్స్ క్లబ్ తరఫున సేవలు చేసినందుకు ప్రధాన లయన్స్ క్లబ్ తరఫున మల్టిపుల్ అవార్డు సోమవారం అందుకున్నారు. అవార్డు గ్రహీత లైన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్ కోశాధికారి భోవనగిరి శంకర్ లు మరియు టీం చేసిన సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ వారు చేసిన సేవలు గుర్తించి మల్టిపుల్ అవార్డు కు ఎంపిక చేసి అవార్డు అందించిన 320 ఎఫ్ 2024 – 25 మన ప్రియతమ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు.నాకు ఈ అవార్డు రావడానికి ముఖ్య కారకులైన నవీన్ కుమార్ బావ సెక్రెటరీ తమ్మి రమేష్ , సహోదరుడు ట్రెజరర్ బోనగిరి శంకర్ కు కృతజ్ఞ తాభి వందనాలు. .వారి సహాయ సహకారాలు మరువలేనిది నాకు దొరికిన ఈ అవకాశం టీం వర్క్ వల్లనే సాధ్యమైంది .ఈ అవార్డు నా ఒక్కడి ది కాదు మన లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ మిత్రు లందరిది .లయన్ స్టిక్ ఇయర్ 2024 – 25 లో పెద్దల సూచనలు సలహాలు, ముందుండి నడిపించే మన పెద్ద సార్ మన క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె రాజేందర్ రెడ్డి , తమ్మెర లక్ష్మీనరసింహారావు , రేవూరి వెంకన్న , విశ్వేశ్వర రావు , దామెర సరేష్ , తుమ్మేటి వెంకట రెడ్డి డాక్టర్. యాదగిరి రెడ్డి , కిరణ్ కుమార్ , జెడ్ సి రేగురి శ్రీదేవి , మరియు హెల్త్ క్యాంపులను దగ్గరుండి సక్సెస్ చేసిన మెడికల్ అసోసియేషన్ పెద్దలకు, ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ తొర్రూర్ మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞత అభివందనాలు,మల్టిపుల్ లో మన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు పేరు ప్రతిష్టలు మీ అందరి సహకారంతో వచ్చినందుకు నాకు గర్వంగా ఉంది అన్నారు.

# పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి.

● పంటలను ధ్వంసం చేసే చర్యలకు మానుకోవాలి ● పోడు వ్యవసాయం గిరిజనుల హక్కు..మళ్ళీ దుంపలు తినే స్థితికి తీసుకురాకండి. ● సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పొడుపట్టాలు ఇవ్వాల్సిందే. ● వలస ఆదివాసీల జిల్లా పౌరులుగా గుర్తించి ధ్రువపత్రాలు అందించాలి. ● సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ● బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం. ● వేలాదిగా తరలివచ్చిన పోడురైతులు, వ్యవసాయ కార్మికులు.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కలెక్టరేట్) : అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పెదాలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని లిసిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మల్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పెదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. లివ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు

**సిరియాణిపేట సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ)** ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కాళోజీ నారాయణ రావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## తెలుగు సాహితీరంగంలో ప్రజాకవి కాళోజీ సేవలు అమోఘం!!

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు అమోఘమని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటంకి పూలమాలవేసి నివాళులు అర్పించిన సీపీ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.

## ఐక్యతకు ప్రతీక వినాయక శోభాయాత్ర

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 130 – సుభాష్ నగర్ డివిజన్ పైప్ లైన్ రోడ్డు లో జై భవానీ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం నిర్వహించిన వినాయక శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గజాననుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వినాయక శోభాయాత్ర ఐక్యతకు ప్రతీక అని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, డివిజన్ గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, నిర్వాహకులు రమేష్, రాములు, కేసర్, రాము, యూ.నరేష్, వెంకటేష్, ఉపేందర్, నరేష్, శేఖర్, రోహిత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ప్రతి నిత్యం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**పేట్ బషీరాబాద్ సెప్టెంబర్ 9, (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ సెప్టెంబర్ 09 (వార్తాప్రభ)** రోజురోజుకి నియోజక వర్గంలో పార్టీ బలోపేతమవుతుందని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.


# ఎడిటోరియల్

## జగన్ రాకపోతే.. కొంపలు మునుగుతాయా..!

అసెంబ్లీకి సంబంధించి అధికార పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చ అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఈనెల 18 నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపధ్యంలో పదేపదే వైసిపి నాయకులు, వైసిపి అధినేత జగన్ సభకు రావాలంటూ టిడిపి నుంచి ప్రకటనలు వెలుపెడుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి మంత్రుల వరకు కూడా పదేపదే జగన్ రావాలి జగన్ రావాలి అనే పిలుపు ఇస్తూ ఉండడం విశేషం. ఇక ఇదే సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా పదేపదే వైసిపి నాయకులు సభకు రావాలని, మైకు ఇస్తామని, మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తామని కూడా చెబుతున్నారు.అయితే ఈ విషయంలో తాము ఎప్పటికే నిర్ణయం తీసుకున్నామని వైసిపి నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేసింది. తమకు ప్రధాన ప్రతిపక్ష హొదా ఇవ్వకపోతే సభకు వచ్చేది లేదని జగన్ ఇప్పటికే పార్టీ నాయకులతో పాటు మీడియాకు కూడా చెప్పేసారు. ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని కూడా స్పష్టం చేస్తున్నారు. మరి ఇంతగా వైసీపీ ఒక నిర్ణయానికి వచ్చి, సభకు రాకూడదని భీష్మించుకున్న తర్వాత కూడా అధికార పార్టీ నుంచి పదేపదే ఎందుకు ఇలా విజ్ఞప్తులు వస్తున్నాయి? పదేపదే ఎందుకు వైసిపిని వైసీపీ నాయకులను రావాలని పిలుస్తున్నారు? అనే దానిపై ఆసక్తికర చర్చ సాగుతోంది.సభలో ఇప్పటివరకు చూసుకుంటే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం నాయకులు మాత్రమే కనిపిస్తున్నారు. ప్రజల తరపున ప్రశ్నించేందుకు వైసిపి లేకపోవడం పెద్ద మైనస్ గా మారిందన్నది వాస్తవమే. అయితే ఇదంతా అధికార కూటమి తప్పేనని, తమ తప్పులేదని వైసిపి చేస్తున్న ప్రచారం గ్రామస్థాయిలోనూ అదే విధంగా పట్టణ స్థాయిలో కూడా వినిపిస్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు సహా స్పీకరు, డిప్యూటీ స్పీకర్లు కూడా అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలోనే తమ తప్పు లేదని నిరూపించుకునేందుకు వారు పదేపదే వైసిపిని ఆహ్వానిస్తున్నారు. అయితే ఇదంతా రాజకీయంగా ఎలా ఉన్నప్పటికీ.. ప్రజల్లో మాత్రం రానన్న వైసీపీని ఎందుకు బెతిమాలుతున్నారు? అనే చర్చ అయితే జరుగుతోంది. కూటమి ప్రభుత్వం అనవసరంగా ఈ విషయాన్ని భుజాన వేసుకుంటోందని, వారు వస్తే వస్తారు.. రానివారు రారు.. అలాంటప్పుడు వైసీపీ గురించి, జగన్ గురించి అంత ఆయాస ప్రయాస పడటం ఎందుకన్నది సాధారణ ప్రజానీకంతో పాటు సాధారణ రాజకీయ నాయకులు కూడా అడుగుతున్న ప్రశ్న.కానీ, దీనిపై అధికార పార్టీ నుంచి ఎలాంటి సమాధానం లేదు. వాస్తవానికి చంద్రబాబు సభ నుంచి బాయ్‌కాట్ చేసినప్పుడు.. సీఎంగా ఉన్న జగన్ కనీసం ఒక్కసారి కూడా పిలవలేదు. సభకు వస్తే బాగుంటుందని కూడా అనలేదు. అలాంటిది ఇప్పుడు జగన్‌ను ఎందుకు ఇంతగా బ్రతిమాలుతున్నారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇలా చేయడం వల్ల.. కూటమి ఉద్దేశ పూర్వకంగానే తప్పులు చేసి.. వైసీపీని బ్రతిమాలుతోందన్న చర్చకు అవకాశం ఇచ్చినట్టు అవుతుందని టీడీపీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు.

## భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు అనూష ఎంపిక

### ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం
### ఏపీ సాఫ్ట్ టెన్నిస్ సంఘ ప్రధాన కార్యదర్శి దిలీప్




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరానికి చెందిన ఎన్.అనూష భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. కొరియాలో ఈ నెల 13 నుండి 23 వరకు జరుగనున్న 9వ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అనూష కొరియాలో శిక్షణ శిబిరంలో ఉందన్నారు. అనూష ఇప్పటికే ఏషియన్ గేమ్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్ లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనూషను రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, వివిధ జిల్లాల సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దవారి సుద్దుల సరాలు



నొప్పించరాదు మనసులు
కత్తిపోటు మాటలతో
విసిగించరాదు ఎప్పుడు
పనికిమాలిన చేతలతో
కోల్పోరాదు సహనము
లేనిపోని విషయాలతో
పొందరాదు నైరాశ్యము
మితిలేని ఆశలతో
ఎదురించ తగదు తగదు
గురి వీడి నడవరాదు
వయసులోన పెద్దలతో
మన జన్మ దాతలతో
ఎదగాలి వినయంతో
గెలవాలి కడు ప్రేమతో
సంస్కారం చాటుకుని
నిలవాలి ఇల స్ఫూర్తితో

**-గద్వాలసోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## విజయ డయిరీ లక్ష్యం రూ.1,350 కోట్ల టర్నోవర్

### కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా మిల్క్ యూనియన్ (విజయ డెయిరీ) 2025-26 ఏడాది నాటికి రూ.1350 కోట్ల టర్నోవర్ దిశగాముందుకు దూచుకుపోతుందని ఇది తామందరి సమిష్టి కృషి అని ఛైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ సమీపంలోని విజయ డెయిరీ కార్యాలయంలో పాలకమండలి సమావేశంలో 2024-25 వార్షిక నివేదికప్రకటించినట్లు విలేకరుల సమావేశంలోచెప్పారు. ఈ సందర్భంగా ఛైర్మన్‌మాట్లాడుతూ 2024-25 ఏడాదికి రూ.1210 కోట్ల టర్నోవర్ వచ్చిందన్నారు. రూ.29 కోట్లు నికరలాభం వచ్చినట్లు తెలిపారు. గతేడాది అనూహ్యంగా విరుచుకుపడ్డ బుడమేరు వరదలుసమయంలో వినియోగదారులకు, పాడి రైతులకుఇబ్బంది కలగకుండా హనుమాన్ జంక్షన్లోని కర్మాగారం నుంచి వ్యాపార లావాదేవీలు సాగించిమనిచెప్పారు. నిత్యం పాడి రైతుల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తాము పాడి రైతులకు రూ.46 కోట్ల బోనస్,సంక్షేమం కోసం రూ.16 కోట్లు వెచ్చించామన్నారు.ప్రస్తుతం సంస్థ నికర నిధులు రూ.230 కోట్లు ఉన్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం గోకులాల( గో హాస్టల్స్) ఏర్పాటు చేయాలనే సూచన మేరకు పాడి పరిశ్రమల అభివృద్ధికి తమ సంస్థ తరపున ఎన్టీఆర్ జిల్లాలోని మునగచర్లలో పశువులకు వసతి గృహం ఏర్పాటు చేశామనిచెప్పారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలం పెదకల్లే పల్లిలో కూడా మరొకటి ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం పీ-4 విధానంఎంపిక చేసిన వారు కొనుగోలు చేస్తే కోపరేటివ్ బ్యాంకులు రుణాలు ఇస్తాయని అన్నారు. తీసుకున్నరుణాలు పూర్తిగా బ్యాంకుకు చెల్లిస్తే అందుకు అయ్యేవడ్డీ తమ సంస్థ భరిస్తుందని చెప్పారు. డ్వాక్రాగ్రూపు వారు తయారు చేసే పదార్థాలను విజయపార్లర్లలో విక్రయించే విధంగా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకుతమ వంతు కృషి చేస్తామని పాలకవర్గం సమావేశంలో తీర్మానం చేసినట్లు వివరించారు. తాము భాద్యతలు చేపట్టినప్పుడు విజయ టర్నోవర్ కేవలం రూ 95 కోట్లు ఉండగా నేడు రూ 1210 కోట్ల కు చేరిందన్నారు. ఈ సమావేశంలో చలసాని ఆంజనేయులు తో పాటుగా పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నాయకత్వ శిక్షణతో ఆత్మవిశ్వాసం





**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 9:(వార్తా ప్రభ ప్రతినిధి)**నాయకత్వ శిక్షణ పొందటం వల్ల ఆత్మవిశ్వాసం పెరగటంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడే కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలు పెరుగుతాయని ప్రముఖ నాయకత్వ నైపుణ్య శిక్షకులు , ఇంక్యుబేషన్ ఆఫ్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకులు సచిన్ కామత్ అన్నారు. కెబిఎన్ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యాన 'లీడర్ షిప్ ట్రైనింగ్ క్యాంప్' మంగళవారం జరిగింది. ప్రధానవక్తగా పాల్గొన్న సచిన్ కామత్ మాట్లాడుతూ లీడర్‌షిప్ ట్రైనింగ్ ద్వారా వ్యక్తుల్లో నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసి, వారిని సమర్థవంతమైన నాయకులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. లీడర్‌షిప్ ట్రైనింగ్ విద్యార్థులను మంచి మేనేజర్ నుండి గొప్ప నాయకుడిగా తీర్చిదిద్దే సమర్థవంతమైన సాధనంగా నిలుస్తుందన్నారు. రిసోర్స్ పర్సన్ క్లారిస్సా జతన్న మాట్లాడుతూ దూరదృష్టి, కమ్యూనికేషన్ స్కిల్స్, సరైన నిర్ణయాలు తీసుకోవడం, సమస్యల పరిష్కారం, టీమ్ బిల్డింగ్, భావోద్వేగాల నియంత్రణ తదితర అంశాల నిర్వహణ గురించి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. కార్పొరేట్ కంపెనీ కల్చర్, నాలెడ్జ్, మేనేజ్మెంట్ ప్రాక్టీసెస్ విషయాల గురించి శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల చేత మేనేజ్మెంట్ గేమ్స్ ఆడించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ నైపుణ్యాలు పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాయకత్వ శిక్షణ ద్వారా బృందంలో సమన్వయం కలిగించడం, సహకారం పెంపొందించడం, భావోద్వేగాలను నియంత్రించడం, ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం వంటి నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేష్, మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎ.రవికిరణ్, అధ్యాపకులు పి.స్వప్న, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాఖలన్నీ సమన్వయంతో పని చెయ్యాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో పలు శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శాఖధిపతులందరూ సమన్వయంతో పని చెయ్యాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు వర్క్స్ డివిజన్, ప్రాజెక్ట్స్ డివిజన్ సమన్వయం చేసుకొని పనుల్లో జాప్యం లేకుండా పని చేయాలన్నారు. కొండ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా సంతృప్తికరంగా లేదన్నారు, దానికి ఒక పరిష్కారాన్ని తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని మరుగుదొడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలన్నారు, ముఖ్య ప్రదేశాలలో మరుగుదొడ్లు తో పాటు స్నానపు గదులు కూడా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ఆస్తులన్నిటిలో ఎటువంటి మరమ్మతులు ఉండరాదని, కళ్యాణ మండపాలు కమ్యూనిటీ హాళ్ళు, కర్మల భవనాలు, పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరంలో దోమలు లేకుండా నివారణ చర్యలు కచ్చితంగా తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యం అధికారులను ఆదేశించారు. అనధికార బ్యానర్లు ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. నగరంలో నూతన పార్కులను అభివృద్ధి చేయాలని ఉద్యానవన విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్ట్రీట్ వండర్లా జోనింగ్, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకుని, వారి సమన్వయంతో చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు కే.ప్రభుదాస్, కే షమీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి. వెంకటనారాయణ, ఎగ్జామినర్ అఫ్ ఎకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం

**● వైసీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ ● రైతుల పక్షాన పోరాడితే కూటమి ప్రభుత్వానికి ఉలుకెందుకు ● నీట మునిగిన పంట పొలాలను ఒక ప్రజాప్రతినిధైనా పర్శిలించారా ● నీట మునిగిన పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం అందించాలి**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఎన్టీఆర్ జిల్లాలో గల నందిగామ లో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించి ఆర్డీవోకు శాంతియుతంగా వినతి పత్రం ఇద్దామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా నాయకులు కార్యక్రమాన్ని తలపెడితే ఎన్టీఆర్ జిల్లా పోలీసుల చేత కూటమి ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని అణిచివేసే ప్రయత్నం చేసిందని ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు.యూరియా దొరకక రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎరువులు యూరియా బ్లాక్ మార్కెట్ పెరిగిపోయి వందలాది రూపాయలు పెట్టి బ్లాక్లో కొనుక్కోవలసినటువంటి పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా తెలిపారు.జగనన్న ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేసి తద్వారా రైతులకు కావలసినటువంటి ఎరువులు యూరియాను వారికి అందుబాటు ధరలలో ఇవ్వడం జరిగిందని నేడు ఆ రైతు భరోసా కేంద్రాలను ఎత్తివేసి రైతుల జీవితాలతో ఈ కుటమి ప్రభుత్వం చలగాటమాడుతుందన్నారు.రైతులకు యూరియాను ఎరువులను అందుబాటులో ఉంచాలని బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని బ్లాక్ మార్కెట్లో ఈ యొక్క యూరియాను ఎరువులను అమ్ముతున్నటువంటి దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ఆర్డీఓ కార్యాలయల వద్ద శాంతియుత ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కి వినతి పత్రం అందించాలనేటువంటి ఒక కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున తలపెడితే దానిని ఈ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధకాండ పెట్టి ఎక్కడికక్కడ కార్యక్రమాన్ని చెడగొట్టే ప్రయత్నం చేసిందన్నారు.రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తే కూటమి ప్రభుత్వానికి అంత ఉలికెందుకన్నారు.ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.ఈ వర్షాకాలంలో ఎన్టీఆర్ జిల్లాలో వేల ఎకరాల పొలం నీట మునిగితే నేటికి కూడా వారికి నష్టపరిహారం ఇవ్వలేనటువంటి దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.కనీసం జిల్లాలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు గాని మంత్రులు గాని నీట మునిగినటువంటి పంట పొలాలను పరిశీలించారా అని ప్రశ్నించారు.అన్నదాత గోడును ఈ రాష్ట్ర ప్రభుత్వం వినకపోతే రానున్న రోజుల్లో రైతులతో పాటు రాష్ట్ర ప్రజలను కలుపుకొని ఈ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంసిద్ధంగా ఉందన్నారు.

## ముఖ్యమంత్రి చేతులు మీదుగా శ్రీ కనక దుర్గమ్మ వారి దసరా ఉత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా బెజవాడ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం ఉదయం ఆవిష్కరించారు. ఈనెల 22 నుండి అక్టోబర్ 02 వరకు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వానపత్రిక ఆవిష్కరణ నిమిత్తం దేవదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్, ఆలయ వేద పండితులు, అర్చకులు ముఖ్యమంత్రి కార్యాలయం చేరుకున్నారు. ముఖ్యమంత్రి వారికి వేద ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదములు అందజేశారు.అనంతరం ఆహ్వానపత్రికను ఆవిష్కరణ చేశారు. దేవాలయం అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రికి దేవదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ వివరించారు.మూలా నక్షత్రం రోజున రాష్ట్రప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీగురించి వివరించి, ముఖ్యమంత్రి కి ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్య వి.శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తితో దాడి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో మతీన్ అనే వ్యక్తి పై యాసిన్ అనే వ్యక్తి కత్తి తో దాడి చేశాడు. సేకరించిన సమాచారం ప్రకారం మతీన్ అనే వ్యక్తి ఇబ్రహీంపట్నం కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. యాసీన్ అనే వ్యక్తి కొండపల్లిలో నివాసం ఉంటూ తన కుటుంబ అవసరాలు నిమిత్తం స్పందన ఫైనాన్స్ కంపెనీ నుండి భార్య పేరు మీద లోన్ తీసుకున్నాడు. ఇందులో కొంత భాగాన్ని మతిన్ కు అప్పుగా ఇచ్చాడు. నెలల వాయిదాలు కట్టే క్రమంలో తీసుకున్న అప్పుడు తిరిగి ఇవ్వాల్సిందిగా మతిన్ కు అడుగగా నిర్లక్ష్య సమాధానం ఇస్తూ కాలం వెళ్లగొచ్చాడు. దీంతో మంగళవారం నాడు ఇదే విషయంపై ఘర్షణ చెలరేగి యాసీన్ పక్కనే ఉన్న కొబ్బరి బొండాలు నరికే కత్తితో మతీన పై దాడి చేశాడు.ఈ సంఘటనలు మతిన్ కుడిచేతికి తీవ్ర గాయం అయింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని మతీను చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి ఇబ్రహీంపట్నం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### కూటమి ప్రభుత్వం బీసీలకు వివిధ కులవృత్తిలు వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.....

## 26 జిల్లాల కలెక్టర్లుకు రిప్రజేంటేషన్ కి రంగం సిద్ధం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 12 తేదీన ఉదయం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, వివిధ కులవృత్తిలు బి సి సంఘాలు ఆధ్వర్యంలో బి సి లకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 26 జిల్లాల కలెక్టర్ల కి వినతి పత్రం అందజేయడానికి రంగం సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటూ ....ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పిలుపు నివ్వడం జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్యక్రమం సందర్భంగా పాల్గొని జిల్లా కలెక్టర్ కీ వివిధ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో రిప్రజేంటేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఎన్టీఆర్ జిల్లా బీసీ సంఘం నాయకులు మరియు కల్లుగీత సహకారసంఘాల స్వసైటిల ప్రెసిడెంట్ల్, వృత్తి కార్మికులు, అసంఘటిత చేతి వృత్తులుకు సంబంధించిన కులసంఘాల నాయకులు ప్రజలందరూ పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామని వాకా వెంకటేశ్వరావుగౌడ్ ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## శరత్‌బాబుకు త్రిపురనేని పురస్కారం...



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల లోని ఆంగ్ల మా ధ్యమం అధ్యాపకుడు కొడాలి శరత్‌బాబుకు త్రిపురనేని గోపీచంద్ సాహితీ స్ఫూర్తి పురస్కారం లభించింది. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. స్వర్గీయ త్రిపురనేని గోపీచంద్ జయంతిని పురస్కరించుకుని శరత్‌బాబుకు త్రిపురనేని పురస్కారాన్ని గుడివాడలో సోమవారం ముఖ్య అతిథి గుడ్లవల్లేరు ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి .రామాంజ నేయులు, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి చేతుల మీదుగా అందించారన్నారు.

# బూడిద టెండర్ తో స్థానిక లారీలకు తీవ్ర నష్టం

● బూడిద టెండర్ పై జెన్కో పునరాలోచన చేయాలి ● రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలి
● బూడిద టెండర్ కి వ్యతిరేకంగా లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ నిరసన పోస్టర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద రవాణా కోసం నూతనంగా ఏర్పాటు చేసిన టెండర్ ప్రక్రియ ద్వారా స్థానిక చిన్నాచితక లారీ ట్రాన్స్పోర్ట్ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీనిపై జెన్కో యాజమాన్యం పునరాలోచన చేయాలని లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తూ గోడ పత్రికను ఆవిష్కరించారు ఇబ్రహీంపట్నంలోని లారీ ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్. ఇబ్రహీంపట్నం బూడిద చెరువు సమీపంలోని కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భవిష్యత్తు కార్యచరణ వివరిస్తూ పోరాట గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఏర్పాటు కొరకు భూములు త్యాగం చేసి, కాలుష్యాన్ని భరిస్తూ ఉన్న స్థానికులను వదిలేసి ప్రైవేటు వ్యక్తులకు బూడిద రవాణా టెండర్ కట్టబెట్టడం దారుణమని అన్నారు. టెండర్ ప్రక్రియ ద్వారా స్థానికంగా ఉన్న చిన్నాచితక లారీ మరియు ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు తీవ్ర నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటివరకు మాఫియా చేతుల్లో ఉన్న బూడిద ఇప్పుడు టెండర్ విధానంతో మరింత జటిలం అయిందని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించాలని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక లారీ ఓనర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీ అన్నదాత పోరు.



**మచిలీపట్నం సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలో వైఎస్ఆర్సిపి పార్టీ అన్నదాత పోరు కార్యక్రమంను మంగళవారం కలెక్టర్ కార్యాలయం రోడ్లో ధర్నా చౌక్ నందు నిర్వహించారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మచిలీపట్నం లోని అంబేద్కర్ సర్కిల్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి శాంతియుతంగా వందలాది మంది రైతులు కార్యకర్తలతో కలిసి శాంతి యుతంగా ర్యాలీ నిర్వహించి ధర్నా చౌక్ వద్దకు వచ్చి నిరసన తెలిపారు. ధర్నా చౌక్ వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి వైఎస్సార్సీపీ నాయకులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కొద్ది మంది నాయకులు, కార్యకర్తలు పోలీసుల అనుమతితో ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఆర్డీఓ కె. స్వాతికి నియోజక వర్గ ఇంచార్జి సింహాద్రి రమేష్, పేర్ని కిట్టు, ఉప్పల రాము పార్టీ నాయకులు వినతి పత్రంను అందించారు. ఈ అన్నదాత కార్యక్రమంలో అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులపై కపట ప్రేమ చూపిస్తున్న వైసిపి

*తన స్థాయి మరిచి మాట్లాడుతున్న జోగి రమేష్*
*కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు*




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**రైతులకు యూరియా అందజేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ విమర్శిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత పోరు కార్యక్రమంలో మాజీ మంత్రి వైయస్ఆర్సీపీ నేత జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు కొండపల్లి మున్సిపల్ టిడిపి నాయకులు. మంగళవారం కొండపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు కపటప్రేమ చూపిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా నిలుస్తుందని, యూరియా పై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని, రైతులకు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని అన్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ తన స్థాయి మార్చి మాట్లాడుతున్నారని ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ సమయంలో రైతులను మోసం చేసిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలని, ముఖ్యమంత్రిపై ఇష్ట రాజ్యంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు చుట్టుకుదురు వాసు, గోపాలరావు, టిడిపి నాయకులు రావి ఫణి, కొత్తపల్లి ప్రకాష్, మైల సైదులు, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనక దుర్గమ్మ ఆసుపత్రికి వైద్యుల కేటాయింపు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి వేలాది మంది భక్తులు సు దూరప్రాంతాల నుండి విచ్చేస్తుండగా భక్తులఆరోగ్య భద్రత నిమిత్తం అర్హత కలిగిన వైద్యులను డిప్యుటేషను పై కేటాయించాలని దేవస్థానం ఇటీవల దేవస్థానం ఈవో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. దుర్గమ్మ దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఇద్దరు ఎం. బి. బి. ఎస్ వైద్యులను కేటాయిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. దేవస్థానం నకు ఆదేశాలు అందాయి. దేవస్థానం ఈవో లేఖకు స్పందించి, ఇద్దరు అర్హత కలిగిన ఎం. బి. బి. ఎస్ డాక్టర్స్ ను డిప్యుటేషను విధానంపై దుర్గ గుడి ఆరోగ్య కేంద్రానికి కేటాయించినట్లు విజయవాడ కొత్త పేట యు ఎఫ్ డబ్ల్యూ సీ లో పని చేస్తున్న డాక్టర్ సురేష్ బాబు, కృష్ణలంక యు పి హెచ్ సీ లో పనిచేస్తున్న డాక్టర్ ఉదయకృష్ణ లను దేవస్థానంలో విధులు నిర్వర్తించవలసినదిగా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు ఇచ్చింది. భక్తుల సౌకర్యర్థం దేవస్థానం ఆరోగ్యకేంద్రంను ఇంకా మెరుగు పర్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అర్హత గలిగిన సిబ్బంది, సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తుల భద్రతే ప్రధానంగా ముందుకు సాగుతున్నామని, అటు మహా మండపం వైపు, ఇటు ఘాట్ రోడ్ వైపు రెండు వైపులా అంబులెన్సు ఏర్పాటు చేసామని ఈవో వీకే శీనా నాయక్ తెలిపారు.

## రొమ్ము క్యాన్సర్ రోగికి అరుదైన శస్త్ర చికిత్స

**మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స.**
**మొట్టమొదటగా విజయవంతంగా క్యాన్సర్ సర్జరీ .**



**మచిలీపట్నం సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా ప్రభుత్వాసుపత్రి లో రొమ్ము క్యాన్సర్ రోగికి విజయవంతంగా శస్త్ర చికిత్స పూర్తి చేసిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు. క్యాన్సర్ శస్త్ర చికిత్స ఈనెల 5 తేదీన నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతం గా నిర్వహించినందుకు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి వైద్యులు మంగళవారం ఆస్పత్రి కార్యాలయంలో సక్సెస్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స వైద్య నిపుణులు, సీనియర్ ప్రొఫెసర్ భరత్ నాయక్ మాట్లాడుతూ మచిలీపట్నం వైద్య కళాశాల అనుబంధ సంస్థ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మచిలీపట్నం రాజుపేటకు చెందిన మహిళ రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతుందని అన్నారు .రొమ్ము క్యాన్సర్ చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రి వైద్యులను సంప్రదించగా ఆమెకు శస్త్ర చికిత్స చేయాలని నిపుణులు సూచించారు. దీనితో వెనువెంటనే అన్ని పరీక్షలు పూర్తిచేసి ఆంకాలజీ డిపార్ట్మెంట్ ప్రభుత్వ అనుమతులతో, ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ ఆశాలత ఆదేశాల మేరకు శస్త్ర చికిత్స నిర్వహించామని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స కు సుమారు రెండు గంటల సమయం పట్టిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగింది గనుక ఆమె ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తగు జాగ్రత్తలు తీసుకొని ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉందని తెలిపారు. మహిళ రొమ్ము క్యాన్సర్ శస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్యులు సీనియర్స్ సర్జన్స్ డాక్టర్ భరత్ సింగ్ నాయక్, డాక్టర్ ఎస్ ఎస్ ఎన్ మౌనిక ఇద్దరు జూనియర్ సర్జన్స్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ ఇందిర బృందం పాల్గొన్నారు అని తెలిపారు. కాగా మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది క్యాన్సర్ వ్యాధిపై కృష్ణాజిల్లా ప్రజలకు మహిళలకు అవగాహన కల్పించారు. మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో అన్ని విభాగంలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు .కావున ఈ సదుపాయాలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఓర్వ లేక అసత్య ఆరోపణలు చేస్తున్న జోగి రమేష్

*టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య హెచ్చరిక*



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):**రాష్ట్రంలో కూటమి సర్కార్ అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు, ముఖ్యంగా మాజీ మంత్రి జోగి రమేష్ అసత్య ఆరోపణలు చేస్తున్నాడని, అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని టిడిపి రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. జోగి రమేష్ రైతులు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఐదేళ్లలో వైసీపీ సర్కార్ రైతులను తీవ్రంగా మోసగించింది అన్నారు. నెల రోజుల క్రితం రైతులకు అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం 5,000, పిఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం 2 వేలు నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసిందని ఆ విషయం కూడా తెలియకుండా జోగి రమేష్ అబద్ధాలు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక మంత్రిగా పనిచేసిన వ్యక్తికి తన రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియనంత బిజీలో జోగి రమేష్ ఉన్నాడా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 2,000 వేసిందని జోగి రమేష్ మీడియా సాక్షిగా అబద్ధాలు ఆడటం శోచనీయమన్నారు. అన్నదాత సుఖీభవ కింద 5,000 వేసిన విషయాన్ని జోగి రమేష్ ఇప్పటికైనా తెలుసుకొని బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వైసిపి హయాంలో కేంద్ర కేంద్ర సాయం 6000 తో కలిపి కేవలం రాష్ట్ర ప్రభుత్వం మరో మరో 7500 మాత్రమే రైతు భరోసా కింద వేసిందన్న విషయాన్ని రైతుల ఇంకా మర్చిపోలేదు అన్నారు. కానీ కూటమి సర్కార్ ఇప్పుడు కేంద్ర సాయంతో కలిపి మొత్తం 20,000 అన్నదాత సుఖీభవ కింద అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ యూరియా కొరత లేదన్నారు. యూరియా కొరత అనేది కేవలం వైసీపీ ఫేక్ మీడియా చేస్తున్న కుట్ర అన్నారు. అవినీతి అంబాసిడర్ గా పేరుగాంచిన జోగి రమేష్ ఇప్పటికైనా కూటమి సర్కారుపై అవాకులు చవాకులు పేలటం మానుకొని బుద్ధిగా ఇంట్లో కూర్చోవాలన్నారు. ఇష్టానుసారంగా సీఎం చంద్రబాబుపై కూటమి నేతలపై నోరు పారేసుకుంటే జోగి రమేష్ కు గట్టిగా బుద్ధి చెబుతామన్నారు.

## బాలికకు ప్రాణం పోసిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు.

● పిఠాపురం కు చెందిన మహిళ కుమార్తెకు అరుదైన శస్త్ర చికిత్స. ● సూపరింటెంట్ ఆశాలత ,డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్ ప్రమేయంతోనే అరుదైన శస్త్ర చికిత్స. ● ఈఎన్టి విభాగం కు ధన్యవాదాలు తెలిపిన మహిళ.





**మచిలీపట్నం సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బస్టాండ్. మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో అప్పుడే బస్టాండ్ కు వచ్చి ఆగిన బస్సు నుండి ఒక మహిళ బస్సు దిగింది. ఆమె ముఖంలో ఆందోళన కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. హడావిడిగా ఆమె ఒక ఆటో అతని పిలిచి కంగారుగా జిల్లా ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్ళమని చెప్పింది. ఆటో అతను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి మెయిన్ గేట్ ముందు ఆ మహిళను దింపాడు. ఆ మహిళ కంగారుగా 40 రూపాయలకు బదులు ఆటో అతనికి 100 రూపాయలు నోటు ఇచ్చింది. ఆటో డ్రైవర్ ఓయ్ మేడం మిగతా 60 రూపాయలు తీసుకోండి అని పిలవగా ఆమె వినిపించుకోకుండా హడావిడిగా ఆస్పత్రి ఆవరణలోకి వెళ్ళింది. ఆసుపత్రి గేటు దగ్గర ఉన్న సెక్యూరిటీ గార్డు తో ఆమె మాట్లాడింది. గేటు దగ్గర ఉన్న సెక్యూరిటీ గార్డును అయ్యా ఆసుపత్రి సూపర్డెంట్ కార్యాలయం కు దారి ఎటువైపు వెళ్లాలో కాస్త చెప్పరా అని బతిమిలాడింది. అయితే ఆ సెక్యూరిటీ గార్డ్ విసుక్కుంటూ అక్కడే ఎక్కడో ఉంటోంది చూసుకో అమ్మ అని సమాధానం ఇచ్చాడు. ఆ మహిళ బాధపడలేదు. అయినా వేరొక అతన్ని సూపర్డెంట్ కార్యాలయం కు దారి అడిగింది. అప్పుడే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని అన్ని విభాగాలను విజిట్ చేసి వచ్చిన సూపర్డెంట్ ఆశాలత తన కార్యాలయంలో కూర్చుంది. ఈ లోపల కలవరపాటుతో ఉన్న మహిళ సూపర్నెంట్ ను కలవాలంటూ ఆఫీస్ వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డును లోపలికి పంపమని బ్రతిమలాడింది. అయినా అతను మేడం పనిమీద ఉన్నారంటూ కాలయాపన చేశాడు. ఈ లోపల ఆమె సెక్యూరిటీ గార్డ్ తో వాగ్వాదానికి దిగింది . కార్యాలయం లోపల ఉన్న సూపర్డెంట్ కు బయట నుంచి పెద్ద కేకలు వినిపించడంతో బయట ఏం జరుగుతుందని సూపర్డెంట్ బయటకు వచ్చి ఆమెను లోపలికి రమ్మని పిలిచింది. ఆ మహిళ లోపలికి వచ్చిన సమాధానం చెప్పలేక నోట మాట రాక అచేతనంగా ఏదో సైగ చెయ్యసాగింది. ఆ సైగను అర్థం చేసుకున్న సూపర్డెంట్ ఆమె సైగా చేసిన వైపు చూసింది. అక్కడ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఉంది. నెమ్మదిగా సూపర్డెంట్ ఆ మహిళను అనునయించి విషయం రాబట్టింది. ఆమె మాటల్లో ఆమెది పిఠాపురం అని మచిలీపట్నంలోని తనకు వరుసకు అత్తయ్య అయినా వారి ఇంట్లో తన కుమార్తె ఉంటూ మచిలీపట్నం నిర్మల స్కూల్లో చదువుతోంది. అయితే గత కొన్ని రోజుల నుంచి తన పాప ముక్కు నుంచి రక్తం వస్తుందని తెలిపింది. అయితే పాపకు చికిత్స చేస్తున్న రక్తం కారడం మాత్రం తగ్గలేదు. ఒక ప్రైవేటు ఆసుపత్రి కి తీసుకువెళ్లి వైద్యులకు చూపించగా తన పాపకు ఏదో ఒక పెద్ద వ్యాధి సోకిందని భయపెట్టడంతో ఆందోళన చెందానని తెలిపింది. తన కుమార్తెకు ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించేంత ఆర్థిక స్తోమత లేదని చెప్పడంతో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత ఆ మహిళకు అభయమిచ్చింది. మీరు ఏమీ భయపడవద్దు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేస్తున్నామని ఆ మహిళకు భరోసా కల్పించింది. దానితోపాటు కూటమి ప్రభుత్వం, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరికరాలు సమకూర్చారని మహిళకు తెలిపింది. దీనితో వెను వెంటనే ఎమర్జెన్సీగా చిన్నారి రేష్మా కు రక్త పరీక్షలు నిర్వహించారు. ఇటీవల ప్రభుత్వం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి ఈఎన్టీ ప్రొఫెసర్ ను కూడా నియమించింది. సదరు విషయాన్ని ఆసుపత్రి సూపర్డెంట్ ఇఎన్టి విభాగమునకు రేష్మా ఆరోగ్య పరిస్థితి గురించి తెలిపింది. దీనిని ఈఎన్టి విభాగం ప్రతిష్టాత్మకంగా తీసుకొని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఈఎన్టి విభాగం పాపకు అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం బాలిక రేష్మ కు వచ్చిన వ్యాధి పూర్తిగా నయం అయిందని పాప పూర్తి ఆరోగ్యంగా ఉందని డాక్టర్లు తెలపడంతో పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా మహిళ హర్షం వ్యక్తం చేసింది. మహిళ 2024 పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన పవన్ కళ్యాణ్ తన కుటుంబానికి నిజమైన దేవుడని మహిళ తెలిపింది .కూటమి ప్రభుత్వం లో ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఎంతో బాధ్యతాయుతంగా ఉందని ఆ మహిళ కూటమి ప్రభుత్వాన్ని కొనియాడింది. తన పాపకు అరుదైన శస్త్ర చికిత్స చేసినందుకు కూటమి ప్రభుత్వంలో ఉన్న నాయకులకు, అధికారులకు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసింది.

## తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో ఉన్నత శాఖలను సమర్థవంతంగా చేసిన నాయకుడు అశోక్ గజపతిరాజు పామూరు టిడిపి శ్రేణులు





**కనిగిరి సెప్టెంబర్ 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి శ్రేణులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కౌలూరి ఖాజా రహమతుల్లా, షేక్ ఫత్తు మస్తాన్, డివి పాలెం చిన్న హజరత్, అస్లీమ్ గోవాలోని రాజ్ భవన్ లో గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు అని, రాజవంశానికి చెందిన వ్యక్తి అయినా పేదల గుండెచప్పుడు తెలిసిన వ్యక్తి అని, సంపన్న కుటుంబంలో పుట్టిన ప్రజల సమస్యలపై స్పందించే మనసున్న మహారాజు అని, దాతృత్వానికి పెట్టింది పేరు అని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీలో చేరి ఏడుసార్లు శాసనసభ్యునిగా, విజయనగరం నుండి 16వ లోక్ సభ సభ్యునిగా ఎన్నికై కేంద్ర పౌరవిమాన శాఖామాత్యులుగా సేవలందించారని, పార్టీలో విధేయతతో ఉంటూఎన్టీఆర్ క్యాబినెట్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్లో ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా పనిచేసిన ఘనత అశోక గజపతి రాజుదేనని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రస్తుతం గోవా రాష్ట్రానికి 20వ గవర్నర్ గా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## తహసీల్దారు బి.మురళిని సత్కరించిన ఉడత హాజరత్తయ్య

**నెల్లూరు జిల్లా రెవెన్యూ అసోసియేట్ అధ్యక్షులుగా బి. మురళి ఏకగ్రీవ ఎన్నిక**



**చేజర్ల సెప్టెంబరు 09 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలలో నెల్లూరు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గా చేజర్ల మండల తహసిల్దారు బి.మురళి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అయితే ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సోమశిల దక్షిణ కాలువ 24 ఎల్ అధ్యక్షులు ఉడత హాజరత్తయ్య మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శాలువా కప్పి సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా తహసీల్దారు బి.మురళి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా రెవెన్యూ అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని అసోసియేట్ తరఫున అందరికీ అందుబాటులో ఉండి ఏవైనా సమస్యలు వస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయ సిబ్బంది మరియు ఆర్.ఐ సతీష్ ఆయనకు అభినందనలు తెలిపారు.

## బెస్ట్ స్కూల్ ఎట్ గ్రీన్ స్కూల్



**పెనమలూరు సెప్టెంబర్ 9 వార్తప్రభ ప్రతినిధి** ఇండియన్ స్కూల్ అవార్డు లో " బెస్ట్ స్కూల్ అఫ్ హెూలిస్టిక్ ఎడ్యుకేషన్ " అవార్డు ను పెనమలూరు రవీంద్ర భారతి గ్రీన్ స్కూల్ దక్కించుకుంది. ఈ యొక్క గుర్తింపు ద్వారా గ్రీన్ స్కూల్ కు వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్ లండన్ లో స్థానం లభించింది. ఈ అవార్డు ను సోమవారం నాడు హైదరాబాద్ లో ప్రిన్సిపాల్ అపర్ణ స్కూల్ తరుపున హాజరు అయ్యారు. అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ సిబ్బంది సీ ఈ ఓ గౌతమి, చైర్మన్ వీరామచినేని వంశీ కృష్ణ, డైరెక్టర్ శాంతి కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తాం అని గ్రీన్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ తెలియచేసారు.

# ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శంగా నిత్యావసర సరుకుల పంపిణీ

**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందింస్తున్నాం... జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా.**



విజయవాడ రూరల్, :సెప్టెంబర్ 9 :**(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పారదర్శంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని, దివ్యాంగులు 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా తెలిపారు.ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ విధానన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ ఇలక్కియా గొల్లపూడి లోని 50 నెంబర్ రేషన్ దుకాణాన్ని పరిశీలించి దివ్యాంగురాల్కైన జనమల లక్ష్మీకీర్తి, ఆనరోగ్యంతో బాదపడుతున్న కనవర్తి బుజ్జి, వృద్ధురాల్కైన డి. ఉషారాణిలకు ఇంటివద్ద నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను కార్డుదారులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 957 రేషన్ షాపుల ద్వారా 5 లక్షల 90,243



కార్డుదారులకు 8వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన 57,వేల 690 మంది కార్డుదారులను గుర్తించామని వారికి రేషన్ డీలర్ల ద్వారా ఇంటి వద్దనే నిత్యావసర సరుకులను అందజేసే ఏర్పాటు చేశామన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 1 నుంచి 15వ తేదీలోగా సరుకులు సరఫరా చేయాలని డీలర్లకు ఆదేశించామన్నారు. ఉదయం 8 నుంచి 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరచివుంచి కార్డు దారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డీలిర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. జిల్లాలోని అన్ని రేషన్ షాపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దానిపై క్యూ.ఆర్.కోడ్ ఏర్పాటు చేస్తున్నామని, మొబ్కెల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేసి రేషన్ సరఫరాపై కార్డుదారులు తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చుని అన్నారు. పంపిణీ చేసిన రేషన్ బియ్యం నాణ్యతను కార్డుదారుల నుండి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన ఫోర్టీ ఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, రేషన్ షాప్ డీలర్లు అవకతవకులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రేషన్ షాపు పరిశీలనలో డిఎస్ఓ ఏ.పాపారావు ఏఎస్ఓ చల్లా లక్ష్మీనారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పి.దేవప్రియుడు, కె.రమేష్, రేషన్ దుకాణాల డీలర్ విజయ్, పౌరసరఫరాల సిబ్బంది ఉన్నారు.

# ఆన్లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలి- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 9: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆన్ లైన్ కోచింగ్ తరగతులను సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బోయిన్ పల్లి మండల కేంద్రం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢీల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని పిల్లలకు కూడా అందిస్తున్నామని అన్నారు.ప్ర తి రోజు కనీసం 2 గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థి జీవితంలో 10,11,12వ తరగతులు 3 సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మాడల్ స్కూల్ లో విద్యార్థులకు ఫ్యాన్లు లేవని తెలుపగ వెంటనే 50 ఫ్యాన్లు మంజూరు చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరువ చూపారని అన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు, స్థానిక నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత

**గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రం లో ప్రతి గల్లి లో రోడ్డు నిర్మాణ పనులు**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు, సెప్టెంబర్:9 (వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన యార్లగడ్డ



**గన్నవరం : సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గన్నవరం నియోజకవర్గం లోని నలుగురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ఓసిలు చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామానికి చెందిన వేమండ లక్ష్మయ్య కు రూ. 1.5లక్షలు, రామవరప్పాడుకు చెందిన బొల్లు శ్రీదేవికి రూ. 50 వేలు, ఇదే గ్రామానికి చెందిన జరుగు వెంకటేశ్వరమ్మ కు రూ. 50 వేలు, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన గాదే కార్తీక్ కు రూ. 1.20 లక్షలు, మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభానిబి కి రూ. 80 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసిలు, చెక్కులను కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యంతో కలిసి యార్లగడ్డ రోగుల కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని ఈ పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు కొల్లా ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యం ను అభినందించిన యార్లగడ్డ** కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన చిరుమామిళ్ల సూర్యంను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. మంగళవారం సాయంత్రం సూర్యం యార్లగడ్డ ను కలిసి తనకు పదవి రావడానికి సహకరించిన యార్లగడ్డకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సూర్యాన్ని అభినందించారు.

# ఎట్టకేలకు విద్యార్థినులకు బురదలో నడిచే వెతలు తొలిగాయి

- **మైలవరం జడ్పీ బాలికల పాఠశాలలో నడకదారి ఏర్పాటు**
- **స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, దాత కు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు**



**మైలవరం:**సెప్టెంబర్ 9 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కార్యదీక్ష....దాత సహకారంతో ఎట్టకేలకు విద్యార్థినులకు బురదలో నడిచే వెతలు తొలిగాయి.ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రాంగణం మొత్తం నీరు నిలిచిపోయి బురదగా మారింది.దీంతో విద్యార్థినులకు బురదలో నడవడం కష్టంగా ఉంది.స్కూల్ ఎంట్రన్స్ నుంచి తరగతి గదులకు వెళ్లే క్రమంలో విద్యార్థినులు బురదలో జారిపడుతున్నారు.పాఠశాల ప్రాంగణం బురదగా ఉండటంతో విద్యార్థులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు ఆ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బాబురావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి స్థానిక పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ కరెడ్ల వెంకట నారాయణ దృష్టికి తీసుకువెళ్లి సమస్య ను పరిష్కరించారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట నారాయణ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వం చాటుకున్నారు.బాబురావు వెంటనే జి ఎస్ పి (బూడిదతో కూడిన కంకరు)తో పాఠశాల ఎంట్రన్స్ నుంచి పాఠశాల బిల్డింగ్ వరకు రహదారి ఏర్పాటు చేశారు.చెప్పిన వెంటనే సమస్య పరిష్కరించిన ఎస్ ఎం సి చైర్మన్ బాబురావు,కరెడ్ల వెంకట నారాయణ లకు విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫోక్సో యాక్ట్ పై అవగాహన



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి నాగార్జున జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు బాలికల భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు. మైలవరంఐసిడియస్ ప్రాజెక్టు ఆదరణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మిషన్ శక్తి జిల్లా ఆఫీసర్ భార్గవి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ నేడు బాలికల భద్రత పై ప్రతి ఒక్కరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఫోక్సో యాక్ట్ లాంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికల భద్రత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో దుర్గారావు, సూపర్వైజర్లు శివకుమారి, మాధవి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రభుత్వం ద్వారా విడుదల సెక్షన్ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి అందేలా చూడాలి

**సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 9: (వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందించడానికి మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంటింటికి తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి పేర్లు నమోదు చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బూర్గం పహాడ్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం ప్రతిస్పందననాత్మక పాలనా కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ పథకం సంబంధించిన కార్యక్రమాలు మండలంలోని నకిరిపేట, ఉప్పుసాక, కృష్ణ సాగర్ గ్రామాలలోని గిరిజనులకు మండల్ లెవెల్ కమిటీ సభ్యులు ముందుగా గిరిజన గ్రామాలకు సందర్శించినప్పుడు గ్రామములో గ్రామ సభ ఏర్పాటుచేసి పథకాలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రత్యేకంగా ఒక బోర్డుపై వ్రాయించి, ప్రజలకు ముందుగా వారికి అర్థమయ్యే రీతిలో బోధన, ప్రజలు ఆలోచించేలా ప్రోత్సహించాలని అన్నారు.గిరిజన గ్రామాలలో ప్రకటించిన షెడ్యూలు ప్రకారము తప్పనిసరిగా మండల్ లెవెల్ కమిటీ సభ్యులు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించి వారు తీసుకునేలా చూడాలని అన్నారు. ఆయా గ్రామంలలో ఒక్కొక్క శాఖకు ఎన్జీవో సాథిలను నియమించుకొని వారి ద్వారా గిరిజన ప్రజలకు అర్థమయ్యేలా వారి భాషలోనే తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాల గురించి గ్రామస్తులు చర్చించుకొని పథకాలు లబ్ధి పొందేలా చూడాలని అన్నారు. అర్హులైన గిరిజనులకు పథకాలతో పాటు మరియు గ్రామంలోని సమస్యలు తెలుసుకొని ఆయా గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొవాలని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, అంగన్వాడి సెంటర్లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విడుదలయ్యే పథకాలతో పాటు గిరిజన గ్రామాలలో అనేక రకాల వనరులు అందుబాటులో ఉన్నాయని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు వారి దరికి చేరేలా చూడాలని, గ్రామాలలో ఉత్సాహవంతులైన యూత్ మరియు పెద్దలకు క్లుప్తంగా తెలియజేస్తే గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ పథకాల గురించే చర్చించుకొని లబ్ధి పొందుతారని, మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం మండల్ లెవెల్ కమిటీలు బాధ్యతతో ముందుకు తీసుకొని పోయేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో మరియు ఆది కర్మయోగి అభియాన్ పథకం మండల నోడల్ అధికారి జమాల్ రెడ్డి, నాగరాజు హెచ్ డబ్ల్యు ఓ, బి. రవి హెచ్ఈవో, ఉషారాణి హెచ్ఎం, రాంబాబు సిసి, జగదాంబ ఐసిడిఎస్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా 41 వ డివిజన్ పరిధిలోని దర్గా ప్లాట్లు, బేతపూడి అరుణ కుమారి వీధి, బాజీ బాబా మందిరం రోడ్డు తదితర ప్రాంతాల్లో కచ్చా రోడ్లు , సీ సీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే సుజనా చౌదరి శంకుస్థాపనలు చేశారు.సుమారు రూ 1 కోటి 32 లక్షల నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధింత అధికారులకు సూచించారు. డివిజన్ కు నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే సుజనా కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చందాలకు, దందాలకు పశ్చిమ నియోజకవర్గంలో తావు లేదని ఉద్ఘాటించారు. కొంతమంది పండుగల పేరుతో , ఉత్సవాల పేరుతో చందాలు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. చందాలు సేకరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా చందాలు డిమాండ్ చేసినా, దురుసుగా ప్రవర్తించినా ఎన్డీఏ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సుజనా కోరారు..ఈ కార్యక్రమంలో ఈ ఈ జే శ్రీనివాస్, ఎ ఈ జాస్మిన్, డీ ఈ పురుషోత్తంఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , కార్పొరేటర్ మహ్మద్ ఇర్ఫాన్,కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు, కురాకుల సురేష్, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, మంగళపురి మహేష్, ఏలూరి సాయి శరత్,పచ్చిపులుసు శివప్రసాద్ సుజనా మిత్రా కోఆర్డినేటర్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు యూరియా కూడా సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వం

**ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న కూటమి ప్రభుత్వం**
**మాజీ మంత్రి జోగి విమర్శ**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 9 (వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నదాతలకు యూరియా సరఫరా చేయలేని చేతకాని, దద్దమ్మ ప్రభుత్వం అని మాజీ మంత్రి, వైసీపీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ విమర్శించారు. యూరియా కొరతను నిరసిస్తూ నందిగామ ఆర్డీవో కార్యాలయానికి ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డులోని జోగి నివాసం నుంచి మంగళవారం ఉదయం ర్యాలీగా బయలుదేరారు. వందలాది మంది వైసీపీ కార్యకర్తలు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ జోగి రమేష్ ను, పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. వైసిపి శ్రేణులకు పోలీసులకు మధ్య కొంత వాగ్వివాదం జరిగింది. రైతుల పక్షాన నిలబడుతూ శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న తమను అడ్డుకోవడం సరికాదని వైసీపీ శ్రేణులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జోగి మాట్లాడుతూ వైసీపీ నిరసనను అడ్డుకోవడం దారుణమన్నారు. వైసీపీ ఎప్పుడు అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రశ్నిస్తానన్న పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ స్పందించి రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే రైతు బాసట"హెూరు"

**వైసీపీవి చిల్లర రాజకీయాలు**
**తెదేపా సీనియర్ నేత బేగ్ విమర్శ**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రైతాంగం నిజంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే... రైతుల పట్ల అమిత ప్రేమ ఉన్నట్టయితే, అసెంబ్లీలో అన్నదాతల పక్షాన పోరు చేయవచ్చుగాదాని తెదేపా ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి మిర్జా ముజఫర్ బేగ్ నేడు ఒక ప్రకటనలో వైసీపీకి హితవు పలికారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అది చేయడం మానేసి పార్టీ ఉనికిని కాపాడుకునే క్రమంలో అన్నదాతకు బాసట పోరుతో ఈ నెల 9 తేదీన రోడ్డెక్కి ఒక రసవత్తర నాటకీయ కార్యక్రమానికి తెరదీయడం కపట ప్రేమను తేట తెల్లం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏదో ఒక బురద జల్లుడు కార్యక్రమం పేరుతో ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని జగన్ కుట్రలు, కుయుక్తులను ప్రజానీకానికి ఇప్పటికే అర్థమయిందన్నారు. కనీసంలో కనీసంగా క్వింటాలు ఉల్లిని 700 రూపాయలకు కూడా అమ్ముడుపోని స్థితిలో ఉంటే దాన్ని ప్రభుత్వమే 1200 రూపాయలకు కొనడం రైతు క్షేమం కాదా అని జగన్ ను నిలదీశారు ఇలా మిర్చి, మామిడి, పొగాకు, కోకో రైతాంగానికి ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించిన విషయం జగన్ కు కనిపించడం లేదా అని బేగ్ ప్రశ్నించారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో దృష్టిలో ఉంచుకొని అన్నదాతల సంక్షేమంలో భాగంగా గ్రామ గ్రామాన ఎరువుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. ఎరువులు యూరియా నిల్వలు రాష్ట్రంలో పుష్కలంగా ఉంటే... ఆ విక్రయ, సరఫరాలను పక్కదారి పట్టించేలా తన సొంత పత్రికలో అన్నదాతల ఇబ్బందుల పేరుతో క్యూలైన్లలో రైతులు పడిగాపుల ఫోటోలను రోజు ప్రచురిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న జగన్ నాటకాలను ప్రజలు చిత్కరించుకుంటున్నారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమంతో సహా అన్ని వర్గాల శ్రేయస్సు కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తన పాలనలో వందలాది రైతు కుటుంబాలు ఉసురు తీసిన జగన్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వంతో చర్చకు రావడం ద్వారా అన్నదాతకు బాసటగా నిరూపించుకోవాలని బేగ్ ఈ సందర్భంగా జగన్ కు సవాల్ విసిరారు.

